సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట

శంషాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మారెడ్డి

24వ వార్డులో సీసీరోడ్డు పనులు ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ సుష్మారెడ్డి, కౌన్సిలర్ భారతమ్మ

శంషాబాద్ రూరల్, జూలై 26: శంషాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మారెడ్డి తెలిపారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 24వార్డు అర్బీనగర్‌లో రూ.1.20లక్షల వ్యయంతో చేపడుతున్న సీసీరోడ్డు పనులను స్థానిక కౌన్సిలర్ కొన్నమొల్ల భారతమ్మతో కలిసి ప్రారంభించారు. చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. ఐదేండ్ల నుంచి ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ సహకారంతో మున్సిపాలిటీకి కోట్లాది నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పనులు చేశామన్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. 25 వార్డులకు అవసరమైన నిధులు కేటాయించి పనులు చేపడుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ బండి గోపాల్‌యాదవ్, ఏఈ నరేశ్, బీఆర్ఎస్ లీగల్ సెల్ అధ్యక్షుడు కొన్నమొల్ల శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యురాలు సంతోష, వార్డు అధ్యక్షుడు నరేందర్, పరంధాములు, ప్రభాకర్, దర్శన్, వెంకటేశ్, విజయ్, భాను, అనంతయ్య, రమేశ్, కార్తీక్, కృష్ణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ర్యాంకర్లకు ఆర్థిక సహాయం

కృతజ్ఞతలు తెలిపిన ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్

రాష్ట్రస్థాయిలో ర్యాంకు సాధించిన నిష్ఠను అభినందిస్తున్న దాతలు, అధ్యాపకులు

బండ్లగూడ, జూలై 26: విద్యకు తగ్గ ప్రోత్సాహం అందించినడపుడే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని నరేందర్‌రెడ్డి, స్వాతిరెడ్డి అన్నారు. రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్‌లో రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించిన నిష్ఠ, పాతిమాతో పాటు మరికొందరు విద్యార్థులకు అమెజాన్ ఉద్యోగి నరేందర్‌రెడ్డి, వెటర్నరీ వర్సిటీ ప్రొఫెసర్ స్వాతి రెడ్డి కలిసి నగదు బహుమతి అందజేశారు. మొదటి ర్యాంకు సాధించిన వారికి రూ.20వేల చొప్పున, రెండో ర్యాంకు రూ.15వేలు, మూడో ర్యాంకు రూ.5వేల చొప్పున అందజేసినట్లు ప్రిన్సిపాల్ ఎర్ర అంజయ్య తెలిపారు. నరేందర్‌రెడ్డి, స్వాతిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని కష్టపడి చదివాలన్నారు. రాష్ట్రస్థాయిలో విద్యార్థులు ర్యాంకులు సాధించడం అభినందనీయమన్నారు. ఆర్థిక సహాయం చేసిన దాతలకు ప్రిన్సిపాల్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు మాన్య, స్వప్న, కిరణ్‌కుమార్, చంద్రశేఖర్, మురళి, కృష్ణారెడ్డి, కరుణాకర్, శ్రీజన్య, నవీన్, కిషన్, గోపి, పార్థసారథి, శశిధర్, భరత్, నర్సింగ్, కుమార్, పర్వీన్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి ప్రసాదించిన గోరింటాకు మహిళలకు వరం అని అఖిల భారత పద్మశాలి సంఘం మహిళా విభాగం జాతీయ అధ్యక్షురాలు వనం దుశ్యంతల, రాష్ట్ర అధ్యక్షురాలు గుంటుక రూప, వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ వైస్ చైర్మన్ విజయలక్ష్మి అన్నారు. ఆషాఢ మాసం సందర్భంగా శుక్రవారం నారాయణగూడలోని పద్మశాలి భవన్‌లో సామూహిక గోరింటాకు వేడుకలు జరిగాయి. మహిళా విభాగం గ్రేటర్ అధ్యక్షురాలు పోరండ్ల శారద, నాయకురాలు బురం వీణ, విశ్వరేఖ, బండారు లక్ష్మి, సుజాత, స్రవంతి, వర్ణలీలా, కరుణ, నిర్మల, అరుణశ్రీ, శాంతి, సుకన్య, సంధ్య, గీత, నందిని, నోముల రేఖ, స్వప్న, చంద్రకళ పాల్గొన్నారు. – హిమాయత్‌నగర్

ఎట్టకేలకు బోరబండ బస్ షెల్టర్ ప్రారంభం

ఎర్రగడ్డ, జూలై 26: బోరబండ బస్ టెర్మినల్ వద్ద ఎలిగెంట్ బస్ షెల్టర్ నిర్మించి చాలా నెలలు కావస్తున్నది. నెలల తరబడి వృథాగా ఉన్న షెల్టర్ ఇప్పుడు ప్రయాణికులకు అందుబాటులోకి వచ్చింది. కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ శుక్రవారం బస్ షెల్టర్‌ను ప్రారంభింపజేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బందితో పాటు ప్రయాణికులు, వివిధ బస్తీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

చిన జీయర్‌ను కలిసిన మాజీ రాష్ట్రపతి

శంషాబాద్ రూరల్, జూలై 26: హైదరాబాద్ పర్యటనలో ఉన్న మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ శుక్రవారం శంషాబాద్ మండలం ముచ్చింతల్‌లో చినజీయర్‌స్వామిని కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం ఆశ్రమంలోని పెద్దజీయర్‌స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామానుజ జీయర్‌స్వామి విగ్రహాన్ని నిర్మించడంతో ఆధ్యాత్మిక రంగంలో మంచి గుర్తింపు వచ్చిందన్నారు. ప్రపంచంలోనే అతి భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. స్వామిజీని కలిసిన వారిలో మైహోం గ్రూపు సంస్థల చైర్మన్ జూపల్లి రామేశ్వర్‌రావు తదితరులు ఉన్నారు.

జాతీయ స్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు కృష్ణతేజ

జూబ్లీహిల్స్, జూలై 26 బాస్కెట్ బాల్ పోటీల్లో యూసుఫ్‌గూడ ఎంజీఎం పాఠశాల విద్యార్థి సత్తా చాటుతున్నాడు. హర్యానాలో జరుగనున్న జాతీయస్థాయి అండర్-14 బాస్కెట్ బాల్ పోటీలకు మహాత్మాగాంధీ మెమోరియల్ పాఠశాల 8వ తరగతి విద్యార్థి పి.కృష్ణతేజ ఎంపికయ్యారు. స్టూడెంట్స్ ఒలంపిక్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా కృష్ణతేజను ఎంపికచేసినట్లు పాఠశాల చైర్మన్ ఎంఎం నాయుడు తెలిపారు.

సృజనాత్మకతను ప్రోత్సహిస్తున్నాం

కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానోపాధ్యాయులు శ్రీలత, నిర్మలజ్యోతి తదితరులు

మైలార్‌దేవ్‌పల్లి, జూలై 26: విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడంతో పాటు మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యను అందిస్తున్నట్టు అత్తాపూర్ జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత, హైదర్‌గూడ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మలజ్యోతి అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆలోచనల మేరకు తెలంగాణలో అన్ని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో శిక్షా సప్తహూ విద్యార్థులను భాగస్వాములను చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కంప్యూటరీకరణ నేపథ్యంలో భవిష్యత్‌లో పుస్తకాల మోత ఉండదని తెలిపారు. ప్రాక్టికల్ వైపు విద్యార్థులు ఎక్కువగా ఆసక్తి కనబరుస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థుల స్కిల్ డెవలప్‌మెంట్‌పై కార్యక్రమాలు నిర్వహించామన్నారు. విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తూ మెరుగైన విద్యను అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్తమ జర్నలిస్టులకు ఉగాది పురస్కారాలు

అవార్డు గ్రహితల వివరాల పత్రాలను ఆవిష్కరిస్తున్న వెంకటేశ్వర్లు తదితరులు

ఖైరతాబాద్, జూలై 26: తెలుగు జర్నలిస్టు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉత్తమ జర్నలిస్టులకు ఉగాది పురస్కారాలను అందజేయనున్నట్లు ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు అనంచిన్ని వెంకటేశ్వరరావు తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అవార్డు గ్రహితల వివరాలతో కూడిన పత్రాలను సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గజ్జల శ్రీనివాస్, మేడవరపు రంగనాయకులుతో కలిసి ఆవిష్కరించారు. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. 40 మంది ఉత్తమ జర్నలిస్టులను ఎంపిక చేశామని, త్వరలో రవీంద్రభారతిలో అవార్డుతో పాటు నగదు పురస్కారాన్ని అందజేస్తామని తెలిపారు. సమావేశంలో సంఘం ఏపీ ఉపాధ్యక్షులు సుబ్బారావు, జితేందర్, శ్రీనివాస్, కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల సాగుతో అధిక లాభాలు

వ్యవసాయ యూనివర్సిటీ, జూలై 26: ప్రస్తుత పరిస్థితుల్లో కూరగాయల సాగు ఎంతో లాభదాయకమని రాజేంద్రనగర్ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ప్రశాంత్ అన్నారు. శుక్రవారం ఒక్కరోజు కూరగాయల సాగు శిక్షణకు ఆయన హాజరై మాట్లాడారు. ప్రసుత్త వాతావరణ పరిస్థితుల్లో కూరగాయలు, ఆకుకూరల సాగు అధిక లాభానిస్తోందన్నారు. కూరగాయల విభాగం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ అనితాకుమారి, డాక్టర్ ప్రీతమ్‌గౌడ్ మాట్లాడుతూ.. విత్తనాలు, ఎరువులు, మందుల కొనుగోలులో జాగ్రతలు తీసుకోవాలన్నారు. ఉద్యాన శాస్త్రవేత్తలు, అధికారుల సలహా మేరకు సాగు చేపట్టాలన్నారు. శిక్షణలో విత్తలనాల కిట్టు, మల్చింగ్ షీట్, జీవన ఎరువులు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ కళాధర్ బాబు, ప్రభావతి, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర బడ్జెట్‌ను సవరించాలి

హిమాయత్‌నగర్, జూలై 26: రాష్ట్ర బడ్జెట్‌ను సవరించి విద్యారంగానికి కనీసం 20 శాతం నిధులు కేటాయించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యారంగంలో తక్కువ నిధులు కేటాయించడాన్ని నిరసిస్తూ శుక్రవారం హిమాయత్‌నగర్ వైజంక్షన్‌లో నిరసన చేపట్టారు. ఆయన మాట్లాడుతూ.. విద్యారంగాన్ని బలోపేతం చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు గ్యార నరేశ్, లెనిన్, లక్ష్మణ్, సాయి, వెంకట్, రాము, మల్లేశ్ పాల్గొన్నారు.

దళిత సంక్షేమాన్ని విస్మరించారు..

హిమాయత్‌నగర్: రాష్ట్ర అసెంబ్లీలో ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ దళితుల సంక్షేమాన్ని విస్మరించే విధంగా ఉందని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్‌కుమార్ శుక్రవారం ఆరోపించారు. దళిత బంధు స్థానంలో అంబేద్కర్ అభయహస్తం పథకాన్ని తీసుకొచ్చి రూ.12లక్షలకు పెంచి ఇస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రకటిందన్నారు. కేటాయించిన నిధులనైనా మళ్లించకుండా దళితుల సంక్షేమానికి ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

ఖైరతాబాద్: అసెంబ్లీలో పసలేని బడ్జెట్‌ను ప్రవేశపెట్టడాన్ని నిరసిస్తూ బీజేపీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం ఖైరతాబాద్ చౌరస్తాలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను విస్మరించారని, ఏ రంగానికి కూడా సరైన న్యాయం చేయలేదని ఆరోపించారు. ముఖ్యంగా ఖైరతాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి రూపాయి కూడా రాబట్టడంలో ఎమ్మెల్యే దానం నాగేందర్ విఫలమయ్యారని, ఆయన పార్టీలు మారడంలో ఫస్ట్, నిధులు తేవడంలో లాస్ట్ అంటూ ఎద్దేవా చేశారు.

ఎంబీఏ (ఎంఏఎం) రివాల్యుయేషన్ ఫలితాలు

ఉస్మానియా యూనివర్సిటీ, జూలై 26 : ఓయూ పరిధిలోని ఎంబీఏ (ఎంఏఎం) పరీక్ష రివాల్యుయేషన్ ఫలితాలు విడుదల చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. కోర్సు సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాగ్ పరీక్ష రివాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఓయూ వెబ్‌సైట్ www. osmania.ac.inను చూడాలని పేర్కొన్నారు.

ఎంఫార్మసీ వన్‌టైం చాన్స్

ఎంఫార్మసీ పూర్తి చేసి బ్యాక్‌లాగ్ సబ్జెక్టులు మిగిలి, కాలపరిమితి పూర్తైన వారికి వన్‌టైం చాన్స్ అవకాశం కల్పించినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు తెలిపారు. 2000 తర్వాత ఎంఫార్మసీలో చేరినవారు సైతం తమ బ్యాక్‌లాగ్ పరీక్షలకు హాజరయ్యేందుకు అవకాశమిచ్చామన్నారు. అన్ని సెమిస్టర్ల పరీక్ష ఫీజు వచ్చే నెల 22లోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని సూచించారు. సాధారణ ఫీజుతో పాటు పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుందన్నారు. ప్రస్తుత సిలబస్, పరీక్ష విధానంలోనే హాజరుకావాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. పరీక్షలను సెప్టెంబర్‌లో నిర్వహించనున్నట్లు, పూర్తి వివరాలు త్వరలోనే ప్రకటిస్తామన్నారు. వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

ముదిరాజ్‌లపై చిన్నచూపు

హిమాయత్‌నగర్, జూలై 26: రాష్ట్ర బడ్జెట్ తీవ్ర నిరాశపరిచిందని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు గుర్రాల మల్లేశం ముదిరాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్‌ముదిరాజ్ శుక్రవారం పేర్కొన్నారు. ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు కేవలం రూ.50 కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. వెనుకబడిన తరగతుల్లో అత్యధిక జనాభా కలిగి, అత్యంత పేదరికంలో ఉన్న ముదిరాజ్‌ల సంక్షేమానికి ఈ నిధులు ఏమాత్రం సరిపోవన్నారు. రాష్ట్ర జనాభాలో 10శాతానికి పైగా ముదిరాజ్‌లు ఉన్నారని పలు సభల్లో మాట్లాడిన సీఎం రేవంత్‌రెడ్డి, బడ్జెట్‌లో రూ.50 కోట్లు మాత్రమే కేటాయించి తీరని అన్యాయం చేశారన్నారు. సుమారు రూ.1000కోట్ల బడ్జెట్ కేటాయించకుండా ప్రభుత్వం అవమాన పరిచిందన్నారు. సీఎం, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క పునరాలోచించి వెయ్యి కోట్లు కేటాయించి ముదిరాజ్‌ల ఆత్మగౌరవాన్ని నిలబెట్టాలని విజ్ఞప్తి చేశారు.

దోమల నివారణ అందరి బాధ్యత

యూసుఫ్‌గూడ సమావేశంలో జెడ్సీ ఉపేందర్‌రెడ్డి

దోమల నివారణపై అవగాహన కల్పిస్తున్న ఎంటమాలజీ సిబ్బంది

జూబ్లీహిల్స్, జూలై 26: దోమల నివారణకు కృషి చేయాలని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. డ్రై డే' సందర్భంగా శుక్రవారం యూసుఫ్‌గూడ సవేరా ఫంక్షన్ హాల్‌లో డెంగ్యూ దోమల నివారపై చేపట్టిన అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జెడ్సీ మాట్లాడుతూ.. ప్రాణాంతకమైన దోమలు కుట్టకుండా ఉండాలంటే, వాటిని పుట్టకుండా చూడాలన్నారు. ఇండ్లలో పాత వస్తువు ల్లో నీటిని ల్వలో వందలాది దోమలు పుడతాయన్నారు. రహ్మత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్‌రెడ్డి మాట్లాడుతూ.. చెత్తను వీధిలో పడేస్తే దోమలు పుడతాయని అన్నారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛ ఆటోలకే చెత్త అందూచాలని అన్నారు. డిప్యూటీ కమిషనర్ సేవా ఇస్లావత్ మాట్లాడుతూ.. పాత వస్తువులు పడేయాలంటే మనసొప్పదని.. వాటిలో ఉన్న నీటితో డెంగీ దోమలు పుట్టి ప్రాణాలను తీస్తాయని అన్నారు. ఎంటమాలజీ ఏఈ సావిత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఏఎంఓహెచ్ డాక్టర్ కవిత, యూసీడీ డీపీఓ వెంకటకిషన్‌రావు, ఈఈ రాజ్‌కుమార్, పలు విభాగాల అధికారులు, సీఓలు, రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు. స్వచ్ఛ నగరంగా తీర్చిదిడంలో శానిటేషన్ విభాగంతో పాటు పొదుపు సంఘాల మహిళలు, ఆర్పీలు చేస్తున్న కృషిని ఈ సందర్భంగా జెడ్సీ అభినందించారు. దోమల నివారణపై ఏర్పాటు చేసిన స్టాల్స్‌లో ఎంటమాలజీ సిబ్బంది అవగాహన కల్పించారు.

ప్రపంచ సీపీఆర్ దినోత్సవం స్టార్ హాస్పటల్‌లో ఘనంగా జరుపుకున్నారు. పది నెలల్లో 3 వేల మందికిపైగా యువతకు బీఎల్ఎస్, సీపీఆర్‌పై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. బేసిక్ లైఫ్ సపోర్ట్, కార్డియో పల్మనరీ చికిత్సలు పునరుజ్జీవాన్నిస్తాయని తెలిపారు. – జూబ్లీహిల్స్

జేపీఎల్ ఫైనల్లో ఎన్టీవీ, టీవీ9

హైదరాబాద్, ఆట ప్రతినిధి: కేఎస్‌జీ జర్నలిస్టు ప్రీమియర్ లీగ్(జేపీఎల్)లో ఎన్టీవీ, టీవీ9 ఫైనల్లోకి ప్రవేశించాయి. శుక్రవారం ఆరాంఘర్ విజయ్ ఆనంద్ మైదానంలో జరిగిన వేర్వేరు సెమీ ఫైనల్స్‌లో ఎన్టీవీ, టీవీ9 విజయం సాధించాయి. తొలుత జరిగిన సెమీస్‌లో ఎన్టీవీ 20 ఓవర్లలో 155/7 స్కోరు చేయగా, ఆంధ్రజ్యోతి 107/9 పరుగులకే పరిమితమైంది. రెండో సెమీస్‌లో బిగ్‌టీవీపై టీవీ9 10 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. మొదట బిగ్‌టీవీ 37 పరుగులకే ఆలౌట్ కాగా, టీవీ9 3.4 ఓవర్లలో వికెట్ కోల్పోకుండా విజయాన్నందుకుంది. శనివారం ఉప్పల్ స్టేడియంలో ఫైనల్ మ్యాచ్ జరుగనుంది. సెమీస్ మ్యాచ్‌కు తృక్ష ఫుడ్స్ ఎండీ భరత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జర్నలిస్టులను అభినందించారు.

సీఎం రిలీఫ్ ఫండ్‌తో పేదలకు మంచి వైద్యం అందుతుందని, ఆపదలో ఉన్న వారికి సీఎంఆర్ఎఫ్ వరంగా మారిందని రహ్మత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం డివిజన్‌లోని హబీబ్ ఫాతిమానగర్‌కు చెందిన ఫర్జానాబేగంకు మంజూరైన రూ.2.50 లక్షల విలువైన ఎల్వోసీని కుటుంబ సభ్యులకు అందజేశారు. – జూబ్లీహిల్స్

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

శంషాబాద్ రూరల్, జూలై 26: సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ సుమన్‌రావు సూచించారు. శుక్రవారం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల్లో మున్సిపల్ సీడీఎంఏ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డ్రైడే ఫ్రైడే నిర్వహించారు. కాలనీల్లో ఇండ్ల వద్ద వాడని పాత కూలర్లు, టైర్లు, కొబ్బరి చిప్పలు, రుబ్బురోలు, కుండలు ఇంటిపైకప్పుపై నిలిచిన నీటిని ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు. నిల్వ నీటిలో దోమలు, ఈగలు నిలవడంతో సీజనల్ వ్యాధులు సోకే ప్రమాదం ఉందన్నారు. ఎప్పటికప్పుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మలేరియా, డెంగ్యూ వ్యాధులు వ్యాప్తిచెందకుండా జాగ్రతలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

యువతిని వేధించిన యువకుడు

వెంగళరావునగర్, జూలై 26: సాఫ్ట్‌వేర్ ఇఒంజినీర్‌ను వెంబడించి వేధించాడో పోకిరి. ఫోన్ నంబర్ అడిగి, తాకరాని చోట తాకి అల్లరి చేశాడు. ఊహించని ఘటనతో నివ్వెరపోయిన బాధిత యువతి మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. జోగులాంబ గద్వాలకు చెందిన యువతి (26) నగరంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. మధురానగర్ జయప్రకాశ్‌నగర్ హాస్టల్లో ఉంటుంది. బుధవారం మధ్యాహ్నం హోటల్లో టీ తాగి తిరిగి హాస్టల్‌కు వెళ్తుండగా.. అపరిచితుడు వచ్చి ఫోన్ నంబర్ ఇవ్వాలని అడిగాడు. అతని మాటల్ని పట్టించుకోకుండా వెళ్తున్న యువతిని వెంబడించాడు. అసభ్యకరంగా ప్రవర్తించాడు. ఊహించని ఘటనతో షాక్‌కు గురైన యువతి తేరుకొని కేకలు వేసేసరికి పరారయ్యాడు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పనులను నిలిపి వేసిన అధికారులు

మణికొండ, జూలై 26: ప్రజా శ్రేయస్సు కోసమే ది సిటిజన్ కౌన్సిల్ పని చేస్తుందని సభ్యులు వెల్లడించారు. కౌన్సిల్ ఉప కార్యదర్శి ఉపేంద్రనాథ్‌రెడ్డి తన సొంత ఖర్చుతో వారం రోజులుగా రోడ్లకు మరమ్మతు చేయిస్తున్నారు. అయితే పనులను వెంటనే ఆపాలని సీడీఎంఏ అధికారి ఆదేశాలతో మణికొండ మున్సిపల్ అసిస్టెంట్ ఇంజినీర్ సంజయ్‌రెడ్డి ట్వీటర్ ద్వారా మరమ్మతులు ఆపాలని తెలిపారు. వర్షాకాలంలో ప్రజల క్షేమం కోసం రోడ్డు తవ్వకాలకు అనుమతులు లేవని తెలిపారు.

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు కృషి

విద్యార్థులను ఉజ్వల భవిష్యత్తు వైపు నడిపించేందుకు కృషి చేస్తున్నామని ఆకాష్ విద్యాసంస్థల డిప్యూటీ డైరెక్టర్ అమిత్‌కుమార్, ప్రతినిధులు భరత్‌కుమార్, అజయ్ శర్మ అన్నారు. పోటీతత్వం, ఆత్మ విశ్వాసం పెంపొందించాలనే సంకల్పంతో అక్టోబర్ 19 నుంచి 27వ తేదీ వరకు దేశంలోని 315 ఆకాష్ ఇన్‌స్టిట్యూట్ కేంద్రాల్లో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానంలో అంతే టాలెంట్ టెస్ట్ జరుగుతుందన్నారు. శుక్రవారం హిమాయత్‌నగర్ ఇన్‌స్టిట్యూట్‌లో బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి వంద శాతం స్కాలర్‌షిప్‌తో పాటు నగదు అవార్డులను అందిస్తామనని చెప్పారు. 7నుంచి 9వ తరగతి విద్యార్థుల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వంద మందికి స్కాలర్‌షిప్, 50 మందికి నగదు పురస్కారాలు అందించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు anthe.aakash.ac.in ఆన్‌లైన్‌లో, సంస్థలను సందర్శించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. – హిమాయత్‌నగర్

బోనాలకు రావాలని సీఎం, డిప్యూటీ సీఎంకు ఆహ్వానం

ఖైరతాబాద్, జూలై 26: ఖైరతాబాద్‌లోని మహంకాళి ఆలయంలో ఈనెల 28న జరిగే బోనాల వేడుకలకు హాజరు కావాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి టీపీసీసీ కార్యదర్శి మధుకర్‌యాదవ్ శుక్రవారం ఆహ్వానపత్రికను అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నేత రోహిణ్‌రెడ్డి తదితరులు ఉన్నారు. అలాగే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ఆహ్వానపత్రికను అందజేశారు.

బోనాల ఉత్సవాలకు ఆహ్వానం

మైలార్‌దేవ్‌పల్లి: బాబుల్‌రెడ్డినగర్‌లోని నల్ల పోచమ్మ బోనాలు ఆదివారం జరుగనున్నాయి. ఆలయ కమిటీ సభ్యులు మైలార్‌దేవ్‌పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డిని శుక్రవారం కలిసి ఉత్సవాలకు రావాలని ఆహ్వానించారు. ఆలయ అధ్యక్షుడు ఉప్పల్ శ్రీను, మాజీ కౌన్సిలర్ వెంకటేశ్, సోమ శ్రీనివాస్, రమేశ్‌రెడ్డి, పోతురాజు, మల్లేశ్, సెంట్రింగ్ శంకర్, ఆశోక్, సందీప్ పాల్గొన్నారు.

ఆహారం దొరక్కనే శునకాల దాడులు

ఖైరతాబాద్, జూలై 26: ఆహారం దొరక్కపోవడం వల్లే వీధి కుక్కలు పిల్లలపై దాడులు చేస్తున్నాయని జంతు ప్రేమికులు అభిప్రాయపడ్డారు. సోమాజగూడ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో అక్షయపాత్ర ఫీడింగ్ ఫర్ యానిమ్స్ ప్రతినిధి జయదీప్, జంతు ప్రేమికురాలు లక్ష్మి, పృత్వి, పేటా ప్రతినిధి సయ్యద్ రాణా మాట్లాడారు. ప్రతి జీవికి జీవించే హక్కు ఉంటుందని, ఇటీవల శునకాలపై దాడులు పెరిగాయన్నారు. కరోనా తర్వాత వీధి కుక్కలకు తిండి కరువైందని, అందుకే చిన్నారులపై దాడులు చేస్తున్నాయన్నారు. వాటికి షెల్టర్లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జుబేదా, రాధాకుమారి, మణిమాల, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

BEFORE THE COURT OF DISTRICT CONSUMER DISPUTES REDRESSAL COMMISSION, MIRZAPUR, UTTAR PRADESH
COMPLAINT NO. 42 OF 2023
Between:
Dinanath ... Complainant
And
1. K. Ramachandra Rao Transmission and Projects Pvt. Ltd., ... **Opponents**
Whereas the above named Complainant have filed an Claim Petition vide Complaint No. 42/2023 against the K. Ramachandra Rao Transmission and Projects pvt. Ltd. & others **and the above complaint is posted on 09.08.2024 to present your accountability in person or persons or your advocate at the District consumer Disputes Redressal Commission, Mirzapur otherwise unilateral action will be taken against you.**
(By order of the Hon'bel Court)
Sd/- **M. Yakeshwar Rao, G. Anasuya,**
Advocates,